Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణవీణ స్పాట్ ఎడిషన్
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com హైదరాబాద్ శనివారం 22.02.2025

# బీసీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం

తెలంగాణవీణ, హైదరాబాద్



బీసీ కులగణనపై ప్రతిపక్షాల నుంచి పలు రకాల సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటి నివృత్తికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బీసీ కులగణన,42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన సందేహాలపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీసీ కులగణనపై సందేహాల నివృత్తికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్కలు ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.


# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం



తెలంగాణవీణ, నల్లగొండ

ఎస్ఎల్బీసీ పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. సొరంగ మార్గం వద్ద గోడ కుప్పకూలింది. పలువురు కూలీలకు గాయాలు కాగా.. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఐదేళ్ల సుధీర్ఘ విరామానంతరం తిరిగి ఈ మధ్యే ఈ పనులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. నల్లగొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ(SLBC) సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. 2005లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు నాటి వైఎస్సార్ ప్రభుత్వం రూ. 2,200 కోట్లతో పరిపాలన అనుమతులు జారీ చేసింది. రూ.1925కోట్లతో సుమారు 60 నెలల్లో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ పనులు పొందింది. శ్రీశైలం జలాశయం నుంచి నల్లగొండ జిల్లాకు 30టీఎంసీల కృష్ణ జలాలను తరలించాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం.

* ఏపీలో రేపు జరిగే గ్రూప్స్ 2 మెయిన్ వాయిదా
* పరీక్షలపై అభ్యర్థుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం
* రేపు నిర్వహించాల్సిన పరీక్ష కొద్ది రోజులు వాయిదా వేయాలని కోరుతూ ఏపీపీఎస్సీ సెక్రటరీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ
* రోస్టర్ తప్పుల సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు
* ప్రస్తుతం కోర్టులో రోస్టర్ అంశంపై పిటిషన్.. మార్చి 11న మరోసారి విచారణ
* కోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని, అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ



Letter.No.2709509 /Ser.A/A2/2025-2, Dated.21.02.2025

From
The Principal Secretary to Government (Ser.&HRM),
General Administration Department,
A.P.Secretariat, Velagapudi.

To
The Secretary,
Andhra Pradesh Public Service Commission,
Vijayawada.

Sir,

Sub : GAD - EXAMS - APPSC – Mains Written Examination for Group-II Services in Notification No.11/2023 - Scheduled to be held on 23.02.2025 FN & AN in Off-line mode – Hon'ble High Court directions – Certain request – Regarding.

Ref: From the Hon'ble High Court, orders, dt.20.02.2025 in WP No.4633 & 15202/2024.

***

I am directed to inform you that Writ Petition (WP) No. 4633 of 2024 has been filed before the Hon'ble High Court of Andhra Pradesh, challenging Notification No.11/2023 dated 07.12.2023 issued by the Andhra Pradesh Public Service Commission (APPSC) for direct recruitment to the posts of Group-II Services. The petitioners contend that the Notification is contrary to the judgment of the Hon'ble Supreme Court in R.K. Sabarwal & Others vs. State of Punjab & Others, along with other legal and procedural concerns. Similarly, WP No. 15202 of 2024 has been filed, raising objections regarding the roster slots of specialized categories.

2. The Hon'ble High Court, in its order dated 20.02.2024 in WP Nos. 4633 and 15202 of 2024, has granted the Government a period of ten (10) days to file a counter affidavit in the matter. Upon careful examination of the issues raised in the petitions, the Government are of the view that a comprehensive examination of the issues raised in the petitions is necessary to ensure fairness and clarity for all aspirants. Conducting the examination prior to the submission of the counter affidavit may not be in the best interest of candidates, as it is essential to address the concerns raised before the Hon'ble High Court.

3. In light of the above, it is requested that the examinations for Group-II Services may be rescheduled to a suitable date, allowing the Government to provide the requisite clarifications through its counter affidavit in compliance with the directions of the Hon'ble High Court of Andhra Pradesh in above mentioned orders.

Yours faithfully,

For Principal Secretary to Government (Ser.&HRM)

# యూరియా బస్తాల కోసం రైతుల తిప్పలు

తెలంగాణవీణ, కరీంనగర్



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తిలో సొసైటీ గోదాంకు వచ్చిన యూరియా బస్తాలు 200 అయితే 400 మంది రైతులు రావడంతో, యూరియా బస్తాల కోసం కాసేపు రైతుల మధ్య వాగ్వాదం.. సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచాలని రైతుల డిమాండ్ చేసారు.



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఢిల్లీలోని ఆయన నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు.



హైదరాబాద్‌లో బంగారం, వెండి ధరలు
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.89,050
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.82,460
హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.99,200...

# ముంబైలో భారీ అగ్నిప్రమాదం



ముంబైలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ముంబై మెరైన్ లైన్స్ ప్రాంతంలోని ఒక భవనంలో మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. కాగా, అగ్ని ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

# తండ్రిని కత్తితో పొడిచిన కొడుకు



తెలంగాణవీణ, హైదరాబాద్

లాలాపేట్ లో నివాసం ఉండె మొగిలి మధ్యం తాగి ఇంట్లో వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని.. తండ్రి రోజూ తాగివచ్చి గొడవలు చేస్తున్నాడని తండ్రిని కత్తితో పొడిచి చంపిన కొడుకు సాయి కుమార్..లాలపేట నుండి వెంబడించి ఇసిఐఎల్ కి రాగానే కత్తి తో దారుణగా పొడిచి చంపాడు, నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టిన కుషాయిగూడ పోలీసులు.

# లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడు అర్ణవ్ మృతి

తెలంగాణవీణ, హైదరాబాద్



ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన అర్ణవ్(6) తాజాగా మృతిచెందాడు. నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ణవ్ మృతిచెందినట్టు శనివారం మధ్యాహ్నం వైద్యులు తెలిపారు. వెంటిలేటర్‌పై చికిత అందించినప్పటికీ బాలుడిని కాపాడుకోలేకపోయారు. అయితే, లిఫ్టు ప్రమాదంలో పొత్తి కడుపు నలిగిపోయినట్టు వైద్యులు వెల్లడించారు. అలాగే, ఇంటర్నల్ బ్లీడింగ్ అయినట్టు వైద్యులు చెప్పారు. దీంతో, బాలుడు చనిపోయినట్టు స్పష్టం చేశారు.